# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల రాము

## మహానేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఉప్పాల రమేష్ (రాము)








**స్టాఫ్ రిపోర్టర్ మచిలీపట్నం (పెన్ పవర్ ) అక్టోబర్ 16**

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగా గూడూరు మండలం తరకటూరు, మద్ది పట్ల, పోలవరం, ఐదు గొల్లపల్లి, గ్రామాల్లో కోటి సంతకాలు కార్యక్రమంలో సుమారుగా 2500 సంతకలు సేకరించాలని కోరిన పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఉప్పాల రాము పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# బాణాసంచా గోడౌన్లపై తనిఖీలు




**చీరాల, పెన్ పవర్ ,అక్టోబర్ 16**

చీరాల, వేటపాలెం, కారంచేడు మండలాల పరిధిలో ఉన్న బాణాసంచా గోడౌన్లపై అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు, డీఎస్పీ మోయిన్, అగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. బాణాసంచా గోడౌన్లలో నిర్వాహకులు తీసుకున్న భద్రతా చర్యలను వారు పరిశీలించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులు గోడౌన్ యజమానులకు సూచించారు. నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పేటలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ..






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 16:**

స్థానిక మోటార్ వెహికల్ కార్యాలయం, జీఎస్టీ విభాగం సంయుక్తంగా నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన ర్యాలీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రఫాని సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. రఫాని మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుం బానికి నిత్యావసర సరుకుల ధరల్లో సుమారు 7%--%8 వేల రూపా యల భారం తగ్గుతుందని తెలిపారు.అలాగే ఆటోమొబైల్ రంగంలో పనిచేసే కార్మికులు, డ్రైవర్లు కూడా జీఎస్టీ తగ్గింపుతో పెద్ద మొత్తంలో లాభపడతారని చెప్పారు.ప్రజలు ఈ మార్పులను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు.

# యూరియా కోసం ఎదురుచూస్తున్న పెద్దగోగులపల్లి రైతులు

**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 16**

మండలంలోని పెద్ద గోగులపల్లి సచివాలయం పరిధిలో యూరియా లేక రైతులు ఎదురుచూస్తున్నారు యూరియా కోసం గత పది రోజులుగా సచివాలయం చుట్టూ తిరుగుతున్నామని ఆ గ్రామ రైతులు తెలిపారు గత పది రోజుల నుండి అధికారులను అడిగితే రేపు మాపు అంటూ సమాధానం చెబుతున్నట్లు రైతులు తెలిపారు ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కంది పంటకు యూరియా అవసరం పుష్కలంగా ఉన్నది వర్షాధారం మీద ఆధారపడిన కంది పంటకు ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నప్పుడు యూరియా వేసినట్లయితే పంట ఏపుగా పెరిగి దిగుబడి లభిస్తుందని తెలిపారు యూరియాతోపాటు డిఏపి కూడా అవసరమైనదని అధికారులు వెంటనే స్పందించి ఎరువులు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

# నంది పురస్కార అవార్డు అందుకున్న.. పొన్నెకంటి శ్రీనివాసాచారి(సీనియర్ జర్నలిస్టు..




**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 16**

తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వారిచే వారిచే శ్రీ మండలి వెంకట కృష్ణ రావు శతజయంతి 2025 -2026 అంతర్జాతీయ భాష సాహిత్య సంస్కృతి ఉత్సవాలు సందర్భంగా ది15 - 10- 2025 బుధవారం చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన కళామందిరం నందు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం వారికి సామాజిక సేవ, మరియు పత్రిక రంగంలో విశిష్టమైన కృషి చేసి నందుకు గాను బ్రహ్మశ్రీ పొన్నెకంటి శ్రీనివాసాచారి కి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం 2025-2026ను ఇచ్చి సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అద్దంకి నాగరాజు జాతీయ యూత్ అధ్యక్షులు తెలుగు వెలుగు, డాక్టర్ మండలి లక్ష్మణ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు వెలుగు డాక్టర్ వంగాల శాంతి కృష్ణ ఆచార్య బతుకమ్మ తల్లి గ్రంథకర్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత జాతీయధ్యక్షులు తెలుగు వెలుగు బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ సరస్వతీ మాత ఉపాసకులు ప్రముఖ వాస్తు జ్యోతిష్య నిపుణులు, బండ కార్తికేయ రెడ్డి మాజీ మేయర్ గ్రేటర్ హైదరాబాద్ బ్రహ్మశ్రీ డాక్టర్ వేములవాడ మదన్మోహన్ రాష్ట్ర అధ్యక్షులు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం తెలంగాణ,మన్నె నాగమల్లేశ్వరి వ్యవస్థాపకులు తారక కమ్మవారి కల్యాణ గంట రజిని రెడ్డి ప్రముఖ నవల రచయిత్రి, బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి సినీ డైరెక్టర్ మరియు దర్శకులు, డాక్టర్ పోకూరి లక్ష్మణ చారి హీరో, ఫిలిమ్ డైరెక్టర్, ప్రొడ్యూసర్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే మహేశ్వరం, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు వెలుగు, తదితరులు పాల్గొన్నారు.


# జగన్ చరిత్ర సృష్టికర్త..!

**పశ్చిమ ప్రకాశం ను గుర్తించిన నాయకుడు జగన్ -మెడికల్ కళాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే**

**కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించారు**

**అందులో ఇప్పటికే ఐదు కళాశాలలు ప్రారంభమై.. రెండు కళాశాల పూర్తయ్యాయి**

**కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన అన్నా, జంకె, వెన్నా**



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ అక్టోబర్ 16**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండలంలోని బోడపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం మార్కాపురం మండల వైసిపి అధ్యక్షులు పోరెడ్డి చెంచిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు ,నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జెంకె వెంకటరెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అదన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ గత వైయస్ఆర్సీపీ హయాంలో పేద, మధ్య తరగతి ప్రజల మేలు కోసం 17 మెడికల్ కాలేజీలకు వైయస్ జగన్ అనుమతి తీసుకొచ్చారని అన్నారు. తద్వారా అతి తక్కువ ఖర్చుకే సూపర్ స్పెషాలిటీ వైద్యం అందాలని జగన్ ఆశించారని తెలిపారు. ఈ క్రమంలో ఐదు కళాశాలలో తరగతులూ ప్రారంభం అయ్యాయని మరో రెండు పూర్తయ్యాయని అన్నారు. ఈ కళాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక నిర్మాణంలో ఉన్న కాలేజీలనూ పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. రైతులను నిరుద్యోగులను ఏదో చేస్తారని చెప్పి మోసం చేసిన ఘనుడు చంద్రబాబు నాయుడు అన్నారు. వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి మాట్లాడుతూ పేదలకు వైద్య విద్య అందించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ మెడికల్ కళాశాలను తీసుకొస్తే వాటిని ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదన్నారు.ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు వెనకడుగు వేయమన్నారు. మార్కాపురం నియోజకవర్గ పరిశీలకులు అదన్నా మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయితేనే పేదల కష్టాలు తీరుతాయని అన్నారు . రాష్ట్రంలో మార్కాపురం అంటేనే ఓ ప్రత్యేకత అని అన్నారు. రానున్న ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రి చేసుకునేదానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జెడ్పిటిసి సభ్యుడు నార పరెడ్డి,మార్కాపురం ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గులమారి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగారెడ్డి, బోడిపాడు సర్పంచ్ రమణారెడ్డి, గ్రామ అధ్యక్షులు బొగ్గు సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చదువులోనే కాదు క్రీడల్లో కూడా విజేతలుగా నిలుస్తాం



**పెన్ పవర్ కారంపూడి కారంపూడి అక్టోబర్ 16**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో , కారంపూడి రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని అండర్ 14 బాలుర కబడ్డీ క్రీడా పోటీల నందు - 1, అండర్ 17 బాలుర కబడ్డీ క్రీడా పోటీల నందు - 2, అండర్ 17 బాలుర వాలీబాల్ క్రీడా పోటీల నందు - 3, అండర్ 14 బాలుర బ్యాడ్మింటన్ క్రీడా పోటీల నందు - 1, అండర్ 17 బాలుర బ్యాడ్మింటన్ క్రీడా పోటీల నందు - 3, అండర్ 17 బాలుర చెస్ క్రీడా పోటీల నందు - 1, అండర్ 17 బాలుర ఖో - ఖో క్రీడా పోటీల నందు - 1, అండర్ 17 బాలుర అథ్లెటిక్స్ నందు - 3 విద్యార్థులు మండల స్థాయి లో విజేతలుగా నిలిచారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచినటువంటి విద్యార్థులకు రెయిన్బో ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపాల్స్ వెంకట్రావు గారు, రామలింగారెడ్డి గారు, చందు గారు, ఫిజికల్ డైరెక్టర్స్ హనుమంతరావు నాయక్ , రవీంద్ర , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో ఘనంగా అభినందనలు తెలియజేశారు.

# ఇద్దరు వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను సస్పెండ్ చేసిన. కమిషనర్ పులి శ్రీనివాసులు..

**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 16.**

జె.గిరిబాబు (55వ సచివాలయం), ఏ.జీవన్ ప్రభు కళ్యాణ్ (121వ సచివాలయం) ప్లానింగ్ కార్యదర్శులు అనుమతి లేకుండా సమీక్షా సమావేశాలు హాజరు కాకపోవడం, పట్టణ ప్రణాళిక విభాగ క్షేత్ర స్థాయి విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడంపై గురువారం విధుల నుండి సస్పెండ్ చేశామని, కార్యదర్శులు భాధ్యతగా విధులు నిర్వహించాలన్న కమిషనర్. ఇక నుండి ప్రతి రోజు సచివాలయ కార్యదర్శుల పనితీరుని నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్న కమిషనర్.



# తాత్కాలిక క్రాకర్స్ విక్రయాల షాపులకు స్థల పరిశీలన





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 16**

దీపావళి పండగ సందర్భంగా టెంపరరీ ఫైర్ క్రాకర్ షాప్స్ జెడ్పీ బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ నందు పెట్టుకొనేందుకు అనుమతి కొరకు అర్జీలు పెట్టుకున్నారని అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా గురువారం జాయింట్ ఇన్స్పెక్షన్ చేయటానికి కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం , తహసీల్దార్ లావణ్య, మునిసిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, సీఐ అన్వర్ బాషా, ఫైర్ ఆఫీసర్, ఎస్ఐ అందరూ కలిసి జడ్పీ బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ కు వెళ్ళి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల అనుమతి లేకుండా ఎవరు బానిసంచ విక్రయించరాదు అని తెలిపారు. అనుమతులు తీసుకున్న వారు సైతం అధికారులు సూచించే నియమ నిబంధనలకు లోబడి విక్రయించాలని తెలిపారు.

# వన్యప్రాణుల వేటపై కేసు నమోదు



**గిద్దలూరు, పెన్ పవర్, అక్టోబర్ 16**

వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ధిక్కరించి అటవీప్రాంతంలో ఓ కొండముచ్చును వేటాడి చంపి,మాంసాన్ని కొనుగోలు చేసిన కేసులో ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన అటవీశాఖ వన్యప్రాణుల వేట నిరోధక విభాగం అధికారులు నిందితుల నుంచి ఒక నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. గత నెల 26వ తేదీన బేస్తవారపేట మండలం పోగుళ్ల గ్రామంలో కొండముచ్చును తుపాకీతో కాల్చి చంపి,మాంసాన్ని విక్రయించిన సమాచారమందుకున్న యాంటీ పోచింగ్ గిద్దలూరు రేంజ్ అధికారి టి. సత్యనారాయణ వారి సిబ్బందితో గ్రామంలో విచారించారు. కొండముచ్చు మాంసాన్ని మొదట కొనుగోలు చేసిన కడప జిల్లా రామేశ్వరం గ్రామానికి చెందిన కోనంగి పోలయ్యను అరెస్ట్ చేయగా,తదుపరిషరతులతో కూడిన బెయిల్ పై విడుదలయ్యారు.దర్యాప్తు నేపథ్యంలో కొండముచ్చును కాల్చి చంపిన వ్యక్తి పోగుళ్ల గ్రామానికి చెందిన మేకల తిమ్మయ్యగా తేల్చి బుధవారం సాయంత్రం ఆయనను అరెస్ట్ చేసి,అతనిచేత దాచబడిన ఒక నాటు తుపాకీని కూడా అధికారులు స్వాధీనం చేసుకొని నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు.

# ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయండి

## జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వరరావు



**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 16**

గ్రామలలో సీజనల్ వ్యాధులు రాకుండా శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని,అవసరాన్ని బట్టి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని జిల్లా పంచాయితీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని తువ్వపాడు గ్రామ పంచాయితీని గురువారం సందర్శించారు.గ్రామ పరిశుభ్రత,శానిటేషన్,ఇంటి పన్ను వసూళ్లు ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని సందర్శించి తడి చెత్త – పొడి చెత్తలను వేర్వేరు సేకరించాలాని క్లాప్ మిత్రలకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే చెత్త సంపద కేంద్రాన్ని మరమ్మత్తులు చేయించి త్వరితగతిన వినియోగంలోకి తేవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఇంటి పన్ను వసూళ్లు నెలాఖరులోపు పూర్తి చెయ్యాలని సూచించారు.ఈ సందర్భన సందర్భంగా అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ, ఈఓపిఆర్డి శ్రీదేవి,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 16**


ప్రభుత్వం ఆదేశముల మేరకు కందుకూరు ఆర్టీవో టీ వి. యన్ లక్ష్మీ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమమును గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయము నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు వివిధ వాహనములతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి గా హాజరైన కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మాట్లాడుతూ ఇప్పటివరకు 4 జీఎస్టీ శ్లాబులు ఉండగా వాటిని 2 శ్లాబులను కేంద్ర ప్రభుత్వం వారు రద్దు చేయడం జరిగినదని అందులో భాగంగా రాష్ట్రంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఇంటింటికి జీఎస్టీ 2.0 ఫలాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారు ప్రతి వాహనమును బట్టి మునుపటి జిఎస్టి మీద వాహన కొనుగోలుపై జిఎస్టి 7శాతం నుంచి 10శాతం వరకు తగ్గించుట జరిగినదని తెలియచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వారు ఈ యొక్క జీఎస్టీ 2.0 విధానాన్ని తీసుకురావడం వలన ముఖ్యంగా వాహనములతో పాటు వ్యవసాయరంగం, చేనేత ఉత్పత్తులు, విద్యారంగం, వాహన ఇన్సూరెన్స్, ఎలక్ట్రానిక్స్ సంబంధించిన వస్తువులపై జిఎస్టి తగ్గించడం అనేది ముఖ్యముగా మధ్యతరగతి కుటుంబాలకు సంతోకరమని తెలియజేశారు. ఈ







కార్యక్రమంలో భాగంగా డిఎస్పి సి.హెచ్.వి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం వారు తీసుకురావడం అనేది చాలా సంతోషకరమని ఈ యొక్క జీఎస్టీ విధానం వలన చిన్న మధ్యతరహా పరిశ్రమలకు అలాగే రవాణా మరియు పర్యాటక రంగాలకు ప్రయోజనం చేకూరుతుందని అదేవిధంగా ప్రతి ఒక్కరికి అవసరమైన జీవిత బీమా ఆరోగ్య బీమా సంబంధించి జీరో జిఎస్టి తీసుకురావడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఎంవిఐ జె.అనిల్ కుమార్ , కందుకూరు సిఐ యస్. కె అన్వర్ బాషా, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యానాది, కందుకూరు టీడీపీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, అల్లం వెంకటేశ్వర్లు, వీరాస్వామి, కందుకూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ జి హరిబాబు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతసాగరంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ





**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 16:**

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో మండలం లోని అనంత సాగరం గ్రామంలో సాయంత్రం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తోకల కొండయ్య, అనంతసాగర్ మండలం వైఎస్ఆర్సిపి నాయకులు గోగినేని రామాంజనేయులు, నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ మదన్ మోహన్ రెడ్డి, కందుకూరు మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రెసిడెంట్ పులిచర్ల పవన్ కుమార్ రెడ్డి, కందుకూరు మండల యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ బొల్లి బోయిన వేణుగోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కందుకూరులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్ అక్టోబర్ 16:**

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో పట్టణం లోని 1 వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం 1 వ వార్డ్ అధ్యక్షులుగా నగల్ల నారయ్య ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, రాష్ట్ర కల్చరల్ వింగ్ అధికార ప్రతినిధి వల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, జిల్లా నాయకులు పాశం కొండయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, యద్ల మాధవరెడ్డి, షేక్ రహీం,కరేటి సుబ్బారావు, మల్లిబోయిన శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒడా చైర్మన్ రియాజ్‌ను కలసిన ఖాదర్ భాష





**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 16**

ఒంగోలు ఒడా చైర్మన్ షేక్. రియాజ్ ను బిజెపి పొదిలి మండల శాఖ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష కలిశారు. గురువారం నాడు ఒంగోలు లోని ఒడా చైర్మన్ రియాజ్ ను ఖాదర్ భాష మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రియాజ్ ను శాలువా కప్పి సన్మానించారు. అలాగే ఒంగోలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్ ను కూడా ఖాదర్ భాష కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ భాష తో పాటు బిజెపి నాయకులు యుద్ధం మహేష్, ఎన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠినచర్య తీసుకోవాలి

## సీపీఎం నాయకుల డిమాండ్ -కబ్జాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటని సూటిగా ప్రశ్నిస్తున్న సీపీఎం.

## విద్యుత్ అధికారులు తీరుపై కూడా అనుమానాలు వ్యక్తం చేసిన సీపీఎం.

**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబర్ 16:**

మండల కేంద్రంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ భూమిని, ఆక్రమించి దారి ఏర్పాటు చేయడాన్ని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ ఖండిస్తుందని, ఎక్కడైనా నిరుపేదలు భూములు ఆక్రమిస్తే, ఆగమేఘాల మీద పరుగెత్తే, అధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే, నిమ్మకు నీరెత్తినట్లు మౌనం వహించటం ఏమిటని గుడ్లూరు సిపిఎం పార్టీ సూటిగా ప్రశ్నించిందని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి, ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని, దీనికి కారకులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సిందిగా సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. కందుకూరు, గుడ్లూరు ప్రధాన జాతీయ రహదారి పక్కన గుడ్లూరు శివారులోఎర్ర ప్రగడ విద్యుత్ ఉపకేంద్రం ఏడు ఎకరాలు పట్టా భూమి ఉంది. ఈ భూమిని కందుకూరుకు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దారి లేకుండా కారు చౌకగా అనధికార వెంచర్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ భూమికి విలువ రావాలంటే ప్రభుత్వ భూమిలో దారి ఏర్పాటు చేస్తే తప్ప విలువరాదు. దీనితో వారు అధికార పార్టీ అండతో, ఒకరోజు రాత్రికి రాత్రే, విద్యుత్ సబ్ స్టేషన్ భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మించారు. దీనిపై విద్యుత్ అధికారులు స్పందన కరువైందని, విద్యుత్ అధికారుల తీరుపై కూడా వారు అనుమానం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు ఇది కరెంట్ ఆఫీస్ స్థలం మాకు సంబంధం లేదు వాళ్ళు చూసుకుంటారు అని



దాటవేస్తున్నారన్నారు. పోలీస్ లు కూడా, పగలు రాత్రి వేలాది ట్రక్కులు మట్టి తోలుతూ ఉంటే స్పందించడం లేదని, 7ఎకరాల పక్కనే ఒకటిన్నర ఎకరా అసైన్మెంట్ భూమి ఉంటే అది కూడా ఆక్రమించేశారన్నారు. ఎకరా కోటి రూపాయలు కొని, 10 కోట్లకు వ్యాపారానికి రియల్ ఎస్టేట్లో సిద్ధపడుతున్నారు. వీరికి అధికార పార్టీ మరి అధికారుల అండదండలు మెండుగా ఉండడం విశేషం. రైతుల సాగునీటి కోసం ఉపయోగించే చెరువులో, 3000 ట్రక్కులకు పర్మిషన్ తెచ్చుకొని, సుమారు 15000 ట్రక్కుల మట్టి తోలకం వలన, ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయే



ప్రమాదం ఉంది. పిడబ్ల్యుడి అధికారులు పట్టించుకో లేదని అన్నారు. కొత్తగా డ్రైవింగ్ నేర్చుకున్న యువకులు, మైనర్లతో ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. దారి కోసం ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ నాయకులు, జి వెంకటేశ్వర్లు, ఎం.జాలయ్య, కొట్టే వెంకయ్య, జి.మల్లికార్జున, వి.సిద్దయ్య, దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు డిమాండ్ చేశారు.

